వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 19 నవంబరు 2024



## తుల్జా భవాని మాత పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్18: నవాబుపేట్ మండలం కారుకొండ గ్రామం శ్యామగడ్డ తాండ మంగళవారం భక్తిశ్రద్ధలతో తుల్జా భవాని పూజ కార్యక్రమం తాండవాసులు నిర్వహిస్తున్నారు కావున కారుకొండ గ్రామం ప్రజలందరూ మరియు ఇతర తండాల వాసులు పాల్గొనాల్సిందిగా మనవి తుల్జా భవాని మాత వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు రెడ్డినాయక్, దశరథ్, రాహుల్, నరేంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కురుబలకు సముచిత స్థానం కల్పించింది వైసిపి పార్టీనే

**బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసింది జగన్మోహన్ రెడ్డి**

**డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య**



అనంత పురం నవంబర్ 18 వాయిస్ టుడే : కురుబల ఆరాధ్య దైవం శ్రీ కనకదాస జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంతి సాహిత్య మాట్లాడుతూ కనకదాస జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. కురుబల ఆరాధ్య దైవం కనకదాస జయంతి ని రాష్ట్ర అధికార పండుగ గా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చింది జగన్ మోహన్ రెడ్డి హయం లో నే అని గుర్తు చేశారు. కురుబ లకు సామాజికంగా, రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈకార్యక్రమం లో పలువురు నాయకులు, అధికారులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో సైబర్ నేరాలను నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై.. బ్యాంకు అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం

కాకినాడ, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లాలో సైబర్ క్రైమ్ నేరాలను నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయం లో సోమవారం జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్స్ తో సమావేశం నిర్వహించారు. సమావేశం లో సైబర్ క్రైమ్స్ ను నిరోధించేందుకు తీసుకోవలసిన చర్యలు, సైబర్ నేరస్థుల నుండి ప్రజలకు బ్యాంకుల ద్వారా రక్షణ కల్పించే విషయంలో తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. సేవింగ్స్ ఖాతా నుండి మరొక రాష్ట్రంలోని కరంట్ అకౌంట్ కు పెద్ద మొత్తం ట్రాన్సఫర్ చేయడానికి ప్రయత్నం జరిగిన పక్షంలోవెంటనే సంబంధిత బ్యాంకు అధికారులు ఖాతాదారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, నిర్ధారించుకోవాలి అని బ్యాంక్ అధికారులు పేర్కొన్నారు.అన్ని బ్యాంకు బ్రాంచిల వద్ద సైబర్ నేరాల గురించి తెలియజేసే గోడ పత్రికలు నోటీసు బోర్డులో ఉంచే విధంగా నిర్ణయం తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఖాతా దారుల నగదు ఆన్లైన్ లేదా సైబర్ క్రైమ్ ద్వారా పోకుండా చూడవలసిన బాధ్యత బాంకులపై ఉందని బ్యాంక్ అధికారులు తెలిపారు.వివిధ బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ, తమ బ్యాంకు ఖాతాదారులకు ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాలను తగ్గిస్తామని,తమ బ్యాంకు ఖాతాదారులకు రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని ఎవరైనా వాట్సాప్ ద్వారా గాని ఏదైనా సోషల్ మీడియా ద్వారా గాని ఎవరినైనా చెప్పినట్లయితే వెంటనే వారు సెల్ ఫోను ఆఫ్ చేసి దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు గాని 1930 సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని సూచించారు. కార్యక్రమానికి కాకినాడ జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు హాజరయ్యారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా

మందమర్రి నవంబర్ 18 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మందమర్రి ఏరియాలోని కాంట్రాక్టర్లతో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్ సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పేరిట సంస్థ హెచ్.డి.ఎఫ్ సి బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రతి కార్మికుడు బ్యాంకులో జీరో అకౌంట్ కలిగి ఉండాలని అన్నారు. కార్మికుడు విధుల్లో లేదా బయట చనిపోతే కుటుంబానికి ఇన్సూరెన్స్ 20 లక్షల రూపాయల బీమా వస్తుందని అన్నారు. కార్మికులు డెబిట్ కార్డును 6 మాసాలకు ఒకసారి స్వైపింగ్ చేసి ఉపయోగించినట్లయితే ఆ కుటుంబాలకు అదనంగా 10 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. కార్మికుడి కుటుంబంలోని పిల్లలు చదువుకున్నట్లయితే 4 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులు బ్యాంకులో ఖాతా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, శాంతిఖని ఏజెంట్ డీజీఎం ఖాదిర్ పాష, సివిల్ ఎస్.ఈ రాము, హెచ్.డి.ఎఫ్ సి మంచిర్యాల్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్టోరల్ రోల్స్ ముసాయిదా ప్రచురణ నవంబర్ 23

**కలెక్టర్ ప్రశాంతి..**

**30న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎలక్టోరల్ రోల్స్ తుది జాబితా..**

**గతంలో కంటే అదనంగా 21 పోలింగ్ కేంద్రాలు..**

**ఓటర్ల నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమీక్ష..**



రాజమండ్రి, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): తూర్పు-పశ్చిమ గోదావరి ఎంఎల్ సి పట్టభద్రుల ఓటర్లగా నవంబర్ 17వ తేదీ నాటికి 63,282 మంది గ్రాడ్యుయేట్స్ తమ దరఖాస్తు నమోదు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ పి. ప్రశాంతి రాజకీయ పార్టీల ప్రతినిధులతో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ మండలాల వారీగా తూర్పు,పశ్చిమ గోదావరి ఎంఎల్ సి పట్టభద్రుల ఓటర్ల గా తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి నవంబర్ 17 వ తేది నాటికి 63,282 దరఖాస్తు వచ్చాయని, ఇందులో ఆన్ లైన్ ద్వారా 12,883, ఆఫ్ లైన్ ద్వారా 31,015 దరఖాస్తులు గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా నవంబర్ 23 న ప్రకటించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు సంబంధించి 61 పోలింగ్ స్టేషన్స్ ఉండగా ప్రస్తుతం 82 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. ఫారమ్-18 లేదా 19లో దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ నవంబర్ 6 తేది అన్నారు. నవంబర్ 20వ తేదీన మాన్యుస్క్రిప్ట్లరూపొందించబడుతుందని, నవంబర్ 23 వ తేది ఎలక్టోరల్ రోల్స్ ముసాయిదా ప్రచురణ జరుగుతుందన్నారు.అభ్యంతరాలను దాఖలు చేయడానికి కాల వ్యవధి నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9 వ తేది వరకు ఉంటుందన్నారు. క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలు సప్లిమెంట్‌లను పరిష్కరించే తేదీని సిద్ధం చేయడం జరుగుతుందని, డిసెంబర్ 25 వతేదిన ఎలక్టోరల్ రోల్స్ ప్రచురణ కాగా, పట్టభద్రుల ఓటర్ల తుది ఓటర్ల జాబితా డిసెంబర్ 30 వ తేదిన విడుదల అవుతుందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ అయ్యే ఓటు చెల్లుబాటు అయ్యే విధంగా రాజకీయ పార్టీలు మాన్యుయేల్ ఓటింగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మండలానికి కనీసం ఒక పోలింగ్ స్టేషన్‌ను ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. ఓటరు తన ఓటు వేయడానికి ప్రయాణించాల్సిన గరిష్టంగా అనుమతించదగిన దూరం 16 కిలోమీటర్లు ఉండాలన్నారు.పోలింగ్ కేంద్రాలు అన్ని ప్రభుత్వం భవనాల్లోనే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 2 కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 4 పోలింగ్ స్టేషన్లు ఒక ప్రదేశంలో అనుమతించడం జరగదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలను గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, పిడబ్ల్యుడి ఓటర్లకు ర్యాంప్‌లు వంటి కనీస ప్రాథమిక సౌకర్యాల లభ్యతను సమాకూర్చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బి. రామచంద్రరావు, బీఎస్పీ పార్టీ, పట్నాల విజయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్య క్షులు, వై. శ్రీనివాసరావు, సిపిఐ ఎం, జిల్లా సెక్రెటరీ టి అరుణ్ తదితరులు పాల్గొ న్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి నవంబర్ 18 2024: (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం ఎమ్మెల్యే గడ్డం వినోద్ డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకుని తమకు రేషన్ కార్డులు లేవని, కొత్తవి మంజూరు చేయాలని, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు రావడం లేదని, ఉండడానికి ఇండ్లు లేవని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, భూ సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులలో పేర్కొనడం జరిగింది. కొన్ని సమస్యలను ప్రజా దర్బార్ లో అక్కడికక్కడే పరిష్కరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డ వినోద్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ వచ్చిన 300 ఫిర్యాదులను అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అలాగే చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డివిజన్ స్థాయి అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సింధు

**అభినందించిన సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 18: సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించింది పొన్నం సింధు. ఒకే నెలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలను పొంది పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పొన్నం ఎల్లయ్య పద్మ దంపతుల కూతురు సింధు కష్టపడి చదివి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింధు గ్రూప్ ఫోర్ తో పాటు బ్యాంకు ఉద్యోగం పొందారన్నారు. పట్టుదల ఉంటే సాధించంది అంటూ ఏమీ లేదని కష్టపడి ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. సింధు తన ఉద్యోగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




## గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 18: కొత్తగూడెం ఏరియా ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు సోమవారం నాడు " గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు" ఉమేష్ ఏం సావర్కర్ , డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ జోన్ సనత్ కుమార్, డిడిఎంఎస్ కమలేష్ కుమార్ వర్మ, డిడిఎంఎస్ ఆధ్వర్యంలో ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా అధికారులకు సుపర్వైజర్లకు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి విశిష్ట అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. బొగ్గు గనులలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయిన ఉద్యోగులకు 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అందరితో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం సావర్కర్ మాట్లాడుతూ. అనుమతించబడిన పేలుడు పదార్థాలు డిటోనేటర్ల నాణ్యత, భద్రత పని తీరు లక్షణాలకు అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తరువాతనే పేలుడు పదార్థాలను ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు.బ్లాస్టింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన శిక్షణ ఇవ్వవలసినదిగా కోరడమైనది. బ్లాస్టింగ్ నిర్వాహణలో సూపర్వైజర్ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. బ్లాస్టింగ్ సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవలసిందిగా సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఎం.షాలేం రాజు, ఏరియా జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా మాట్లాడుతూ.. సింగరేణి నందు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ వారిచే ఆమోదించబడిన పేలుడు పదార్థాలు డిటోనేటర్లను బొగ్గు బ్లాస్టింగ్ చేయడం కొరకు ఉపయోగించడం జరుగుతుంది.ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు రక్షణ పట్ల పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదరహిత ఉత్పత్తి కొరకు పటిష్టంగా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తద్వారా కొత్తగూడెం ఏరియా లో ప్రమాదములను పూర్తిగా నివారించడం జరుగుతుంది. యాజమాన్యము అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ వ్యక్తిగతంగా గాని, భౌగోళికంగా గాని, ఏదైనా ప్రమాదం జరిగే సూచనలు ఉంటే దానిని ముందుగానే పసిగట్టి అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత క్షేత్రస్థాయిలో పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లు సూపర్వైజర్ల పై ఎంతో బాధ్యత ఉంటుంది కాబట్టి వారు పనిప్రదేశాలలో పనిచేసే కార్మికులకు ఎప్పటికప్పుడు రక్షణ పాటించవలసిన ఆవశ్యకతపై తగు సూచనలు చేస్తూ ఉండాలని జిఎం షాలేం రాజు సూచించారు.

# సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు

**దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్**

**రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి 180 కేజీల మిథనాల్ తయారీ**

**కోల్ ఇండియా ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు**

**ప్రయోగం సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 18బీ పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.

కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి.

**సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో**

సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ మరియు బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.

**మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు**

ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.